అడల్ట్స్ ఓన్లీ కథ A



# మల్లెపూలు

బస్సుకి టైమవుతోందని చెప్పడానికొచ్చిన జానకిరామ్ హాల్లో కనిపించిన దృశ్యం చూసి ఆగిపోయాడు.

కళ్ళు వెడల్పయ్యాయి. గుండె వేగం హెచ్చింది. మధురమైన ఊహలతో మనసంతా నిండిపోయింది.

భార్య మాధవి ముందు గుట్టగా పోసిన మల్లెలున్నాయి. పైట స్థానభ్రంశం చెందినా పట్టించుకోక తదేకదీక్షతో మాల కట్టడంలో నిమగ్నమైందామె.

కట్టుకొన్న పసుపురంగు చీరతో ఆమె మేని ఛాయ పోటీపడుతోంది. జాకెట్టుకి, చీరకి మధ్య భాగం పచ్చగా, నునుపుగా, సుతిమెత్తగా మెరిసిపోతూ మత్తెక్కిస్తోంది.

అంతలోనే... అతనిలో ఏదో అనుమానం పొడసూపింది.

ఎందుకా మల్లెలు? ఎవరికోసం ఆ మల్లెల మాలలు?

తమిద్దరి మధ్యా అభిప్రాయ భేదాలు తలెత్తి రెండు నెలలైంది. పలకరింపులు, పరాచకాలు లేనే లేవు. ఇంక సరసాలకు స్థానమెక్కడ?

ఎవరు సెగ పెట్టారో తెలీదు. నిప్పు రాజుకోవడం మొదలెట్టింది. మాధవి చెల్లెలు శోభ మొగుడు ముంబాయిలో ఇంజనీరు. ఆఖరి చెల్లెల్ని అమెరికా ఇస్తారని తెలిసి మాధవి ధోరణిలో బాగా మార్పొచ్చింది.

విడాకులు తీసుకొని వాళ్ళలాగే పెద్ద పట్టణంలో ఉంటానని నిత్యం ఇంట్లో పోరు. ఇల్లాలి పోరు భరించడం బ్రహ్మతరం కూడా కాదని తెలుసు.

డిగ్రీ చదివిన మాధవి ఈ ఊరొచ్చిన కొత్తలో తనకన్ని విధాలా సహకరించేది.

మసక చీకటి వెలుగులో..కాలువ ఒడ్డున కౌగిళ్ళు...మామిడితోటల్లో రసాల పళ్ళు తింటూ ముద్దులు..ఇలా ఎన్నెన్ని ముచ్చట్లో!

ఓ సంవత్సరం వరకు కాపురం కమ్మగా, వెచ్చవెచ్చటి అనుభూతులతో సజావుగానే సాగింది. రాసక్రీడలకు రాత్రి..పగలు తేడా తెలీలేదు.

కానీ.. ఈమధ్యకాలంలో ఆమెలో తనూహించలేనంత మార్పొచ్చింది. ఏ గ్రహం వక్రించిందో బుద్ధి పెడదారి పట్టింది.

పక్కలు వేరయ్యాయి. పసివాళ్ళని విసుక్కోవడం మొదలుపెట్టింది.

తను దగ్గితే చాలు తల్లడిల్లిపోతారు వాళ్ళు. ఆమె అరుపుల్ని చిరునవ్వుతో సహించడం అలవాటు చేసుకున్నారు. కానీ ఆమె ప్రవర్తన తనకెంత మాత్రం నచ్చలేదు. మగాడికీ మనసుంటుంది. ఎన్నాళ్ళామెను భరించగలడు?

లాయర్ని సంప్రదించాడు. ఆమె కోరినట్లే విడాకులివ్వడానికి సిద్ధపడ్డాడు. ఇంకా కొన్ని కాగితాల మీద సంతకాలు పెట్టాలని ఆ లాయర్‌గారు ఈరోజు రమ్మన్నారు.

పాతకాలం నాటి నీతులు చెప్పి ఆమె నిర్ణయాన్ని ఆపడమెందుకు?

పరువు మర్యాదలంటూ ఆమె స్వేచ్ఛని అణిచిపెట్టడం సమంజసమా!

ఎన్నో విధాలు ఆలోచించి ఆమెకి దూరమవాలనుకున్నాడు.

ఇద్దరూ బస్సులో పట్నం వెళ్ళాలనుకున్నారు



విశ్వనాథ రమ

లాయర్ దగ్గరికి. కానీ మాధవి మనసు మారిందా! మరి అన్ని పూలెందుకు? ఎవరి కోసం? చేతిలో మల్లెలమాల పక్కనపెడుతూ భర్త వైపు సాలోచనగా చూసింది మాధవి.

ఆ భంగిమలో..అచ్చం అజంతా శిల్పంలాగే ఉంది.

గులాబిరంగు చెక్కిళ్ళని గబుక్కున వెళ్ళి తనివి తీరా ముద్దాడాలనిపించినా బలవంతంగా ఆ కోర్కె నడ్డుకున్నాడు.

ఎప్పుడైతే విడాకుల ప్రసక్తి తమిద్దరిమధ్యా చోటు చేసుకుందో అప్పటినుండి ఆమె పరాయిమనిషిలాగే కనిపించసాగింది.

మనసులు కలిస్తేనే ఏ పనికైనా రససిద్ధి కలుగుతుంది. శృంగారం కూడా అంతే!

బలవంతంగా భార్యని తనవైపు తిప్పుకోవడం..పశువులా కోర్కె తీర్చుకోవడం ఎంత మాత్రం ధర్మం కాదు. ఆమె మనసు తన వశం కానప్పుడు వివస్త్రని చేసి వినోదించడం ఎంతవరకు న్యాయం?

లాయర్ని కలిసిన దగ్గర నుండి ఆమెతో ఎక్కువగా మాట్లాడటం లేదు కూడా!

''బస్సుకి టైమవుతోంది. లాయర్‌గారు ఈరోజు రమ్మన్నారు కదా!''

మల్లెపూల దండ జడలో తురుముకొంటూ మెల్లగా అంది మాధవి.

''మా ఆఖరి చెల్లెలు సుధకి రేపు సాయంకాలం పెళ్ళిచూపులు. ఈరోజు మా పెద్దచెల్లి శోభ, మొగుడు వస్తారు. రేపు అమ్మ నాన్నలతో సుధ వస్తోంది. సుధకి కాబోయే మొగుడు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఈవారం దాటాక లాయర్‌గారి దగ్గరికి వెళదాం. మన విడాకుల విషయం మా వాళ్ళ దగ్గర ఎత్తకండి. ఈ పెళ్ళిచూపుల కార్యక్రమం సజావుగా సాగి అందరూ వెళ్ళిపోతే మిగిలిన విషయాలు ఆలోచించొచ్చు''

జానకీరామ్ మరి మాట్లాడలేదు. మౌనంగా వీధిలోకి నడిచాడు. ఈ పల్లెలో జనమంతా తనకి అడుగులకి మడుగులొత్తుతారు. వీళ్ళకి పెద్దగా తను చేసిందేం లేదు. పి.జి. చదివాడు కాబట్టి నిరక్షరాస్యుల్ని అక్షరాస్యుల్ని చేయాలనే సంకల్పంతో ఓ స్కూలు కట్టించాడు. పైసా తీసుకోకుండా అందరికీ చదువు చెప్తాడు. వైద్యం అందరికీ అందుబాటులో ఉండేలా చేసాడు. పక్క ఊరు నుండి ప్రతీరోజూ డాక్టర్ వచ్చి రోగుల్ని చూస్తాడు. ఆ మందులు తను కొని ఇస్తున్నాడు.

ఈ పల్లెలో తనకి పొలాలున్నాయి. తోటలున్నాయి. ప్రజల అభిమానముంది. తల్లీ తండ్రి లేకపోయినా ఆ లోటు తీర్చే గుళ్ళో శ్రీరామచంద్రుడు, తల్లి గోదావరి. ఊరి విషయాలు ఎప్పటికప్పుడు తెలియచేసే ప్రెసిడెంట్ సత్యం అభిమానం..వీటిని తనొదులుకోగలడా!

''జానకీ రామ్ బాగున్నావా?''

ఎదురుగా రామశర్మగారు.

తన పెళ్ళికి జాతకాలు చూసి ఇద్దరికీ దివ్యంగా నప్పిందని పెళ్ళి ముహూర్తం పెట్టిన పెద్దమనిషి.

అతన్ని చూసి చేతులు జోడించాడు జానకి రామ్.

''దిగులుగా కనిపిస్తున్నావేంటి? ఒంట్లో బాగు లేదా!'' ప్రేమగా భుజం తట్టాడతను.

విరక్తిగా నవ్వి ''ఏవో కుటుంబ సమస్యలు!'' అన్నాడు జానకి రామ్.

రామశర్మ నిండుగా నవ్వాడు.

''కారు మబ్బులు గుమిగూడినా..గాలి ఉధృతంగా వీచినా ఒక్కొక్కప్పుడు వర్షం రాదు. ఆ వర్ష యోగం కలిగితేనే పుడమితల్లి వర్షపు చినుకులతో పులకించిపోతుంది.

ఇంటి సమస్యలు సర్వసాధారణంగా అందరికీ ఉంటాయి. వాటంతటవే పరిష్కారమవుతాయి కూడా! నీది రాజయోగ జాతకం. ధీమాగా ఉండు!''

రామశర్మగారి మనసు నిజంగా వెన్నపూస. ఊళ్ళో అందరికీ ఇలాగే అభయహస్తం ఇస్తారు.



అతనికి చేతులు జోడించి పొంగిపొరలుతున్న గోదారి కాలువ ఒడ్డుకి వెళ్ళాడు.

మాధవికి ఈ ఒడ్డున కూర్చోవడం ఎంతిష్టమో!

తన ఒళ్ళో పడుకునేది. కబుర్లు చెప్పమనేది. అప్పుడప్పుడు..నీళ్ళల్లోకి వెళ్ళి తడిసిన చీరతో..తనలో సంచలనం రేకెత్తించేది.

★ ★ ★

''బావగారూ! బాగున్నారా!'' ఎదురొచ్చింది మరదలు శోభ.

నవ్వాడు జానకీరామ్. ''మీ ఆయనెక్కడా కనిపించలేదేం?'' చుట్టూ కలయచూస్తూ అన్నాడు.

జడలో మల్లెల దండ సర్దుకుంటూ ''అతనికి పల్లెటూళ్ళంటే ఎనలేని మోజు. రైలు దిగగానే అలా గోదావరొడ్డుకి వెళ్ళిపోతానని గోల. ఎవరిష్టాలు వాళ్ళవని నేనభ్యంతరం చెప్పలేదు!'' అంది నవ్వుతూ.

## స్నేహ సౌరభం

**అందానికి నిర్వచనం అందాలతార స్నేహ. గ్లామర్‌తో పాటూ పెర్‌ఫార్మెన్స్‌ని సొంతం చేసుకున్న ఈ భామ ఇప్పుడు జగపతిబాబుతో కలిసి 'పాండు'లో నటిస్తోంది. ఎం.ఎల్.కుమార్‌చౌదరి నిర్మాతగా దేవీప్రసాద్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం ఆడియో ఈమధ్యే విడుదలయింది. ఈ చిత్రం మంచి పాటలతో అందర్నీ అలరిస్తుందని స్నేహ చెబుతోంది. 'పెదబాబు' చిత్రంలా జగపతిబాబుకి, మునుపటి చిత్రాల్లా స్నేహకి ఈ చిత్రం ప్లస్ పాయింట్ అవుతుందంటున్నారు.**

జానకీరామ్ లోలోపలే ఎంతగానో ఆశ్చర్యపోయాడు. తనిప్పుడే కాలువ ఒడ్డు నుండి వస్తున్నాడు. శోభ మొగుడు ప్రకాష్‌ని పెళ్ళిలో చూసాడు. మరి ప్రకాష్ తనకెదురు పడలేదేం?

కాలువ ఒడ్డుకి వెళ్ళాలంటే ఒకటే దారి కూడా! పల్లె జనమంతా ఆ దారి గుండా గోదావరి కాలువ ఒడ్డుకి వెళతారు.

శోభ ఎందుకిలా అబద్ధం చెప్పిందో అర్థం కాలేదు జానకీరామ్‌కి. మౌనంగా వంటింట్లోకి నడిచాడు.

మాధవికి మరో ధ్యాసలేనట్లుంది. సాయంకాలమంతా మల్లెలు పందిరి మంచానికి చుట్టడంలోను, ఇప్పుడేమో పిండివంటలు చేయడంలోను నిమగ్న

మైంది.

రాత్రి అందరి భోజనాలయ్యాక కూడా శోభ భర్త గురించి ఆలోచించకపోవడం గమనించాడు జానకీరామ్.

వంటిల్లు శుభ్రం చేసి వరండాలోకొచ్చిన మాధవి హుషారుగా బావగారితో కబుర్లు చెబుతున్న శోభని గమనించింది. పైగా ఆమె చేతిలో రెండు మిఠాయి కిళ్ళీలున్నాయి.

''అక్కా! నేను కిళ్ళీ ఇస్తే అలవాటు లేదని బావగారు తీసుకోలేదు. నీ చేత్తో ఇస్తే తీసుకుంటారేమో!'' అంటూ ఓ కిళ్ళీ మాధవికందించింది.

## హేపీ అసిన్!

**తెలుగు సినిమాల్లో నటించడం తనకెంతో ఇష్టం అని చెప్పే అసిన్ ఇప్పుడు మజా, గజని చిత్రాలతో జనం ముందుకి రాబోతోంది. 'గ్లామర్‌కి తగ్గ పెర్‌ఫార్మెన్స్ ఉన్న నాకు మంచి అవకాశాలొస్తున్నాయి. అయితే సెలెక్టివ్ పాత్రలతో జనాన్ని అలరించేందుకు సిద్ధం అవుతున్నాను' అంటోంది అసిన్. ఈ చిత్రాలతో తన కెరీర్ మలుపు తిరుగుతోందంటోంది. ఈ దీపావళికి ఈ చిత్రాలతో జనాన్ని అలరిస్తున్నాను. వచ్చే ఏడాదికి కెరీర్ దీపావళి కాంతిలాగే ఇంకా ప్రకాశిస్తుందేమో! అంటోంది ఎంతో హేపీగా అసిన్.**

జానకీరామ్ చిరునవ్వుతో వాలుగా మాధవి వంక చూసాడు.

మాధవికి నవ్వాగలేదు. శోభ చేతిలో కిళ్ళీ అందుకుంటూ ''నీకు, మీ ఆయనకి మేడ మీద గది ఏర్పాటు చేసాను. మీ ఆయనొచ్చాక..!'' ఇంకా ఏదో చెప్పబోయింది మాధవి.

శోభ తల అడ్డంగా ఊపుతూ ''మా ఆయనొచ్చేసరికి.. ఏ అర్ధరాత్రో దాటుతుంది. మీరిద్దరూ వెళ్ళి మేడమీం గదిలో పడుకోండి. పక్క గదిలో మేం పడుకుంటాం'' అంది.

జానకీరామ్, మాధవి ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

మాధవి సైగతో జానకీరామ్ మేడ మీదకి నడిచాడు.

మేడ మీద గదిలోకి అడుగు పెట్టేసరికి అగరొత్తుల వాసన గుప్పుమంది. పందిరిమంచానికి కట్టిన మల్లెల దండలు సువాసనలు విరజిమ్ముతున్నాయి.

జానకీరామ్‌కి నవ్వొచ్చింది. తమ పెళ్ళయిన కొత్తలో మాధవి మంచాన్ని ప్రతిరోజూ ఇలాగే అలంకరించేది.

మంచం మీద పడుకొని మల్లెల దండ చేతిలో తీసుకున్నాడు. ఆ వాసన శరీరాన్ని మత్తెక్కిస్తోంది.

ఎప్పుడొచ్చిందో తెలీదు మాధవి మంచం మీద కూర్చుని భర్త నోటికి కిళ్ళీ అందించింది. ఆమె వైపు ఆశ్చర్యంగా చూసాడు.

పెదాలు విడీవిడనట్లు నవ్వి గభాల్న అతణ్ణి చుట్టేసిందామె.

''అదేవిటే మధూ! మనం రేపో మాపో లాయర్ని కలవబోతున్నాం కదా!'' అంటూ.. ఇంకేదో అనబోయాడు.

మాటలు మరి వొద్దన్నట్లుగా అతని అధరాల్ని తనివితీరా ముద్దాడిందామె. ఏం జరిగిందో అతనికర్థం కాలేదు.

మాధవిలో ఇంత సడన్‌గా ఈ మార్పేవిటి? పెళ్ళయిన కొత్తలో ఇలాగే ప్రవర్తించేది. తాంబూలం వేసిన పెదాలు తమకంగా కవ్విస్తూంటే మరాగలేకపోయాడు. అమాంతం ఆమెని తన మీదకు లాక్కున్నాడు.

అసలే శీతాకాలం. కిటికీలోంచి ఉధృతంగా వీస్తున్న చల్లగాలి. మరోపక్క మల్లెపూల వాసనలు.

పరువపు సంపదతో కవ్విస్తూ వెచ్చవెచ్చగా, మెత్తగా తన కౌగిలిలో బందీగా మారిన భార్యామణిని తృప్తిగా చూస్తూంటే



ఏదో సందేహం?

''మధూ! ఏం జరిగిందసలు?'' అన్నాడు.

ఎలాంటి సమాధానం చెప్పలేదు. మౌనంగా అతని కౌగిలిలో కరిగిపోసాగింది.

శోభ రాకవల్ల మాధవిలో మార్పొచ్చిందని గ్రహించాడు జానకీరామ్.

ఈ మార్పు శాశ్వతమా! శోభ వెళ్ళిపోయాక మాధవి విడాకులు కావాలంటుందేమో! ఏమైనా ప్రస్తుతం తామిద్దరూ భార్యాభర్తలు, ఏకశయ్యపై ఉన్నారు. శృంగారానికి, సరస సల్లాపాలకి ఎలాంటి నిషేధం లేదిప్పుడు.

ఈ రసఘట్టంలో ఎవరిది పై చేయి అయినా రసానందం ఇద్దరికీ సిద్ధిస్తుంది.

ఆ ఆలోచన స్ఫురించగానే అతడొక్కసారిగా శృంగార పురుషుడిగా మారిపోయాడు. మాధవిని ముద్దులతో నింపేసాడు. ఆమె నడుము మడతల్లో గిలిగింతలు పెట్టాడు. ఆమె మెడవొంపులో తలదాచుకున్నాడు.

ఒకరిలో మరొకరు... ఒకరికోసమే పుట్టినట్లుగా అల్లుకుపోతూ పరవశించిపోతూ, పులకించిపోతూ గాఢంగా హత్తుకుపోయారు.

★ ★ ★

తెల్లవారింది. మత్తుగా, గమ్మత్తుగా, ఒళ్ళు తేలిపోతూంటే మేడ దిగాడు జానకీరామ్.

అప్పటికే మావగారు అత్తగారు సుధ రావడం గమనించాడు.

జానకీరామ్‌ని చూసి మాధవి తండ్రి రామ్మూర్తి సోఫా లోంచి లేచి అల్లుడి దగ్గరికి అభిమానంగా వచ్చాడు. ''మా సుధకి మీ ఇంట్లోనే పెళ్ళిచూపులు ఏర్పాటు చేసాం. మగ పెళ్ళివారి బంధువులు ఈ ఊళ్ళో ఉన్నారుట. అందుకే అందరూ కలిసి ఇక్కడికే వచ్చి పిల్లని చూస్తామన్నారు''

''కనీసం ఈ సందర్భంగానైనా మీరందరూ మా ఇంటికొచ్చారు. మాకదే సంతోషం!'' అన్నాడు జానకిరామ్.

అప్రయత్నంగా అతని చూపులు సుధ మీదకు మళ్ళాయి.

పెళ్ళిచూపులనగానే సహజంగా ఉండవలసిన సిగ్గు, బిడియం లాంటివేవి ఆమెలో కనిపించలేదు. మొహం కళ తప్పింది. ముభావంగా కూర్చుంది. జానకీరామ్‌ని చూసి చేతులు జోడించింది.

మాధవి, శోభకన్నా సుధ అందగత్తె. పి.జి. చేసి, ఉన్న ఊళ్ళోనే ఉద్యోగం చేస్తోంది. అమెరికా సంబంధం అనగానే ఎగిరి గంతేయకుండా ఎందుకంత అయిష్టంగా ఉందో అర్థం కాలేదు జానకీరామ్‌కి.

ఆ సాయంకాలం ఎప్పటిలా ప్రకాష్ జాడ కనిపించలేదు. పెళ్ళివారు వస్తారని తెలిసిన ఐదో

గంటకే ఇల్లు వొదిలేసాడు.

పెళ్ళివారు రాగానే మర్యాదలు, పలకరింపులు ఘనంగా జరిగాయి. కూల్‌డ్రింక్స్, స్వీట్సు, పళ్ళు అందరికీ ఇవ్వడం జరిగింది. బంగారు బొమ్మలా ఉన్న సుధని చూడగానే పెళ్ళికొడుకుతో సహా అందరి మొహాలు వెలిగిపోయాయి.

వెంటనే ముహూర్తాలు కూడా పెట్టేయమని, కట్నకానుకలు వెంటనే మాట్లాడేసుకుందామని పట్టుపట్టారు కూడా!

సుధని పక్కగదిలోకి తీసుకు వెళ్ళాక మధ్యవర్తి అన్నాడు ''ఈ కాలంలో అమ్మాయి అభిప్రాయం కూడా కనుక్కోవడం మంచిది. జానకీరామ్ గారూ! ఇంటికి పెద్దల్లుడు మీరు. మీ మరదలకి ఈ పెళ్ళికొడుకు నచ్చాడో లేదో అడగండి''

జానకీరామ్‌కి ఈ పరిస్థితి ఎంతో ఇబ్బందిగా అనిపించింది.

పెళ్ళిచూపుల్లో తనెంతగానో ఇష్టపడి పెళ్ళాడిన మాధవి, ఇప్పుడు విడాకులకి సిద్ధపడింది. నిన్ననే మనసు మార్చుకొంది. ఎందుకో తెలీదు. ఇప్పుడు సుధ మనసెవరి చుట్టూ పరిభ్రమిస్తోందో! దీర్ఘంగా నిట్టూరుస్తూ సుధ దగ్గరికి వెళ్ళాడు. సుధ కిటికీ దగ్గర నిల్చుంది.

''సుధా! ఒంటరిగా నిలబడ్డావేంటి?'' మెల్లగా ప్రశ్నించాడు జానకీరామ్.

చటుక్కున తల తిప్పిన సుధ మొహంలో నైరాశ్యపు మేఘాలు నిండుగా ఉన్నాయి.

''బావా! మీరెంతలా నచ్చచెప్పినా ఈ సంబంధం నాకిష్టం లేదు. నేను మా కాలేజీలో పని చేసే సురేష్‌ని ప్రేమించాను. అతన్నే పెళ్ళి చేసుకుంటాను. ఈ విషయం నాన్నగారితో చెప్పాను. అయినా బలవంతంగా ఈ పెళ్ళిచూపులు ఏర్పాటు చేసారు'' బాధగా అంది.

షాక్ తగిలినట్లయింది జానకీరామ్‌కి. అంతలోనే తేరుకొని ''మరి ఆలస్యమెందుకు? నువ్వు కూడా జాబ్ చేస్తున్నావు. ధైర్యంగా పెళ్ళి చేసుకో! ఇలా పెద్దల మాటలకి తలవొంచి పెళ్ళికొడుకుల ముందు కూర్చోవడమెందుకు? మగాడికీ మనసుంటుంది. అమెరికా పెళ్ళికొడుక్కి నువ్వు బాగా నచ్చావు. ఇలా వాళ్ళల్లో ఆశలు రేపడమెందుకు?'' అన్నాడు.

నిజమే నన్నట్లుగా తలూపింది సుధ. తేలిగ్గా నిట్టూర్చి అక్కడనుండి హాల్లోకొచ్చిన జానకీరామ్ మధ్యవర్తితో అన్నాడు రెండ్రోజుల్లో ఏ విషయం ఫోన్ ద్వారా తెలియచేస్తామని.

అందరూ వెళ్ళిపోయాక మామగారితో సుధ ప్రేమ విషయం చెప్పి ''పెళ్ళి జరగడానికి అంతస్తులు, అమెరికాలు ముఖ్యంగాదు. సుధ మనస్ఫూర్తిగా ప్రేమించిన వ్యక్తికిచ్చి, ఆ అమ్మాయికి పెళ్ళి చేయండి. మన అభిప్రాయాలూ పిల్లల మీద రుద్దకూడదు'' అన్నాడు గట్టిగా.

రామ్మూర్తి గంభీరంగా ఉండిపోయాడు. జానకీరామ్‌కి అక్కడుండాలనిపించలేదు. కాలువ ఒడ్డుకి బయలుదేరాడు. మనసులో ఏదో వెలితి.

దార్లోనే బుచ్చన్న నాటుసారా దుకాణముంది. అక్కడ ప్రకాష్ తాగుతూ కనిపించగానే జానకీరామ్‌లో ఏదో సంచలనం!

నిన్న సాయంకాలం కూడా బహుశా ప్రకాష్ ఇక్కడికి వచ్చుంటాడు.

ముంబాయిలో ఇంజనీరు..ఇలా నాటుసారా దుకాణం దగ్గర సంస్కారం సభ్యత మర్చిపోయి...కాలువ ఒడ్డున కూర్చున్నాక ఎన్నో సందేహాలు. నిన్న కూడా ప్రకాష్ తాగడానికి వెళ్ళాడని శోభకి తెలుసు. అయినా భర్తకున్న వ్యసనం ఎవరికీ తెలీకూడదని అబద్ధం చెప్పింది.

అంతలోనే అతని మస్తిష్కంలో మరోమెరుపు. యస్! మాధవికి కూడా తెలిసే ఉంటుంది.

ముంబాయిలో ఉన్న వ్యసనపరుడైన ప్రకాష్ కంటే తనో మెట్టు ఎక్కువగా కనిపించాడు. అందుకే రాత్రి తనకి దగ్గరైంది.

ఇలా ఒకరి భర్తతో మరొకర్ని పోల్చి చూసుకొని విడిపోవడానికి సిద్ధపడుతూ, మళ్లీ భర్త గొప్పతనం తెలుసుకొని కలుస్తూ..!

ఇదా జీవితమంటే! భారంగా నిట్టూర్చాడు జానకీరామ్.


గోదావరి అలలు చూస్తూంటే మనసులో బరువు క్రమంగా తగ్గుతున్నట్లనిపిస్తోంది.

స్త్రీ, పురుషుల మనసులు స్వచ్ఛంగా ఉండాలి మల్లెపూవుల్లా!

ఒక కుటుంబంతో పోల్చి మన కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసుకోవాలనుకోవడం వెర్రితనం కాక మరేమిటి? దీర్ఘంగా నిట్టూర్చి అక్కడనుండి లేచాడు జానకీరామ్.

★ ★ ★

''శోభ మొగుడు ఇంజనీరని, సుధని అమెరికా ఇస్తున్నారని తెలిసి..ఈ పల్లెటూర్లో ఉండలేక మా ఆయనకి విడాకులిచ్చి మరో సంబంధం చేసుకోవాలనుకున్నాను. ఇప్పుడు మా ఆయనే ఉత్తముడనిపిస్తోంది''




మేడమెట్లు ఎక్కుతున్న జానకీరామ్‌కి మాధవి తల్లితో చెబుతున్న మాటలు లీలగా వినిపించాయి. తన అంచనా తప్పుకాలేదు. విరక్తిగా నవ్వుకున్నాడు.

మేడ మీద గదిలోకి నడిచాడు.

ఇంట్లో బంధువులందరూ ఊళ్ళకి వెళ్ళిపోయారు.

ఆ రాత్రి..పందిరి మంచానికి మల్లెల దండలు మరింత ఎక్కువగా ఉండటం గమనించాడు. జానకీరామ్. కిటికీ దగ్గర నిలబడి..నిండు చందమామని చూడసాగాడు.

ఎప్పుడొచ్చిందో తెలీదు మాధవి సుడిగాలిలా వచ్చి అతణ్ణి చుట్టేసింది. అతని మొహాన్ని గుండెల కద్దుకొంది. శరీరాన్ని ముద్దులతో ముంచెత్తింది.

అయినా జానకీరామ్‌లో చలనం లేదు. అతణ్ణి మంచం మీదకి లాగింది మాధవి. అయినా రాయిలా ఉండిపోయాడతను. అప్పుడర్థమైందామెకి తన తప్పేమిటో.

''నేనంటే..ఇష్టం లేదా!'' సూటిగా అడిగింది.

జానకీరామ్ ఆమె కళ్ళల్లోకి చూస్తూ ''మీ శోభ మొగుడు తాగుబోతని, సుధ ప్రేమించింది ఓ మామూలు గుమస్తా అని నీకు తెలీకపోతే మనం విడాకులు తీసుకునే వాళ్ళం కదా! మాధవీ! ఒకరితో పోల్చి చూసి భర్తని నిర్లక్ష్యం చేసే ఆడది నాకొద్దు. మల్లెల దండలు మంచానికి వేలాడదీయడం కాదు. మనసు మల్లెపూవులా ఉండాలి. ఆలు మగలిద్దరిలో కూడా మనసులు స్వచ్ఛంగా మల్లెపూవుల్లా ఉన్నప్పుడే శృంగారం కూడా పండుతుంది.

కృత్రిమమైన ప్రేమలు నటించడం వల్ల శరీరానికి తృప్తి కలిగినా మనసుకి తృప్తి ఉండదు. మనుగడ సవ్యంగా సాగాలంటే, మానసికమైన తృప్తి పదికాలాలుండాలంటే మన మధ్య స్వచ్ఛమైన ప్రేమ వారధిగా నిలవాలి!'' అన్నాడు ఆవేశంగా.

మాధవి పశ్చాత్తాపం నిండిన కళ్ళతో మెల్లగా అంది.

''నా తప్పు తెలుసుకున్నాను. నాకెప్పుడూ మీరే కావాలి''

అతడు కరిగిపోయాడు. చప్పున వొంగి ఆమె అధరాలందుకున్నాడు. ఆమె గుండెల మీద తలవాల్చాడు. క్రమక్రమంగా ఆమె కౌగిలిలో కరిగిపోయాడు.

ఆమె కర్థమైంది. అతడు తనని క్షమించాడని. మెరిసే కళ్ళతో స్వచ్ఛమైన ప్రేమతో గువ్వలా, మల్లెపూవులా అతడిలో ఒదిగిపోయింది.